Follow: @ANNTELUGU
01-04-2026
# మహా పత్రిక
ANN తెలుగు
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 94 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## గణపతి సంచలన డిమాండ్లు

మావోయిస్టు అగ్రనేత గణపతి పలు డిమాండ్లను కేంద్రం ముందు ఉంచినట్లు తెలుస్తోంది. దండకారణ్యం నుండి భద్రత బలగాలను ఎత్తి వేయాలని, పోలీస్ బేస్ క్యాంపులను ఎత్తివేయాలని, ఏళ్ల తరబడి కేంద్ర కారాగారాల్లో మగ్గుతున్న మావోయిస్టు రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలని వారిపై ఉన్నటువంటి కేసులను ఎత్తివేయవలసిందిగా కేంద్రం ముందు గణపతి డిమాండ్లను ఉంచినట్లు తెలుస్తోంది. ఆదివాసి ఖైదీలను కూడా విడుదల చేయాలని కోరినట్లు తెలుస్తుంది.. మార్చి 31 తో దేశంలో నక్సల్ ఉద్యమం దాదాపు ముగిసినట్లేనని కేంద్రం భావిస్తోంది. అయితే ఇంకా కొందరు అగ్రనేతల ఆచూకి లభించాల్సి ఉంది.

పూర్తి కథనం 4లో

**టాప్ న్యూస్**

### కేరళకు సీఎం రేవంత్‌రెడ్డి



- నేడు ఎన్నికల ప్రచారం
- మంత్రులు కూడా కేరళలోనే...

02

### మిత్రదేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక



- 'మీ చమురు మీరే తెచ్చుకోండి!'
- ఇరాన్‌పై చర్యల్లో సహకరించని దేశాలపై ఆగ్రహం
- 'ట్రూత్ సోషల్'లో అమెరికా అధ్యక్షుడి సంచలన పోస్ట్

02


### వడగళ్ళ వాన గండం




- తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు
- పలు జిల్లాలకు 'ఆరెంజ్' హెచ్చరిక

02

# మిషన్ కంప్లీట్
## నక్సల్స్ రహిత భారతం





**మహా నెట్ వర్క్:** నక్సల్ ఫ్రీ ఇండియా నినాదం సాకారమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన నక్సలిజం చరిత్రలో కలిసిపోయింది. నక్సల్ రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర చేపట్టిన మిషన్‌తో మావోయిస్టు తిరుగుబాటుకు తెరపడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1980వ దశకంలో మావోయిస్టులపై పోలీసుల ఒత్తిడి, నిర్బంధం పెరిగాయి. దీంతో వారు పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ దండకారణ్యాలను సురక్షిత షెల్టర్ జోన్‌లుగా మార్చుకున్నారు. నాటి నుంచి నేటివరకు దాదాపు 45 ఏళ్ల పాటు అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్‌ల ఫలితంగా ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యాలు వేదికగా మావోయిస్టుల కార్యకలాపాలకు తెరపడింది. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిజాన్ని నిర్మూలిస్తామని 2024లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ప్రకటనకు అనుగుణంగా సరిగ్గా 2026 మార్చి 31వ తేదీకి ఒక రోజు ముందు కీలక ప్రకటన విడుదలైంది. మంగళవారం అక్కడక్కడా మిగిలిన వారిలో 34మంది లొంగిపోయారు. ఇంకా తెలంగాణ నుండి గణపతితో సహా ఏడుగురు అగ్రనేతలు అజ్ఞాతంలో ఉన్నారు. అనేక ఎన్ కౌంటర్లు, మందుపాతర్లు, క్లైమోర్ మైన్స్, దాడులు, పేల్చివేతలు.. ఒక రకమైన రక్తచరిత్ర, ఒక ప్రాంతంలో.. ఒక దశలో సాగిన సమాంతర పాలన.. చరిత్రకు జ్ఞాపకాలు మిగిల్చి నక్సల్స్ లొంగిపోవడమో.. జరిగిపోవడమో కేంద్రానికి తలవంచారు. ఆపరేషన్ కగార్ లక్ష్యాన్ని ప్రకటించి.. ఆయుధాలతో ఎవరున్నా సహించబోమని తేల్చిచెప్పిన కేంద్రం అనుకున్న లక్ష్యాన్ని సాధించింది.

### ఛత్తీస్‌గఢ్‌లో 34 మంది లొంగుబాటు

2లో


- ముగిసిన 'ఆపరేషన్ కగార్'
- భారీగా ఆయుధాలు, కిలోల కొద్దీ బంగారం, కోట్లాది నగదు స్వాధీనం

## అమరావతికి చట్టబద్ధ ముద్ర

**లోక్‌సభలో నేడు విభజన చట్ట సవరణ బిల్లు**

**ఏపీ ఏకైక రాజధానిగా అధికారిక గుర్తింపు**





**అమరావతి, మహా:** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి తిరుగులేని చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక అడుగు వేయనుంది. విభజన జరిగిన పుష్కర కాలం తర్వాత, ఏపీ రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చట్టంలో చేర్చేందుకు వీలుగా 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026'ను కేంద్రం సిద్ధం చేసింది. ఈ కీలక బిల్లును బుధవారం (ఏప్రిల్ 1) లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. దశాబ్ద కాలంగా రాజధాని విషయంలో కొనసాగుతున్న న్యాయ, రాజకీయ సందిగ్ధతకు ఈ సవరణతో శాశ్వతంగా తెరపడనుంది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని ఏకైక రాజధానిగా నిర్మించేందుకు చేపట్టిన ప్రయత్నాలకు కేంద్రం నుంచి ఈ రూపంలో గట్టి మద్దతు లభించినట్లయింది.

మిగతా 2లో

## నిబంధనలకు విరుద్ధంగా శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి

**ఏపీ సర్కార్ పై మంత్రి జూపల్లి ధ్వజం**



**హైదరాబాద్, మహా :** శ్రీశైలం జలాశయం నీటి వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, తెలంగాణ ప్రయోజనాలను కాలరాస్తూ అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు డా. చిక్కుడు వంశీకృష్ణ, డా. రాజేష్ రెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, శ్రీశైలం రిజర్వాయర్‌లో కనిష్ట

మిగతా 2లో

## సొంతింటి కలపై 'సిమెంట్' పిడుగు

*సామాన్యుడిపై రోజుకు రూ.10కోట్ల భారం!*

**సిండికేట్ కోరల్లో గృహ నిర్మాణం.. బస్తాపై రూ.50 వరకు బాదుడు**

**నేటి నుంచే అమల్లోకి పెంపు.. పాత ధరల బుకింగ్‌లకు కంపెనీల బ్రేక్**

**బెంబేలెత్తుతున్న మధ్యతరగతి జీవి.. రియల్ ఎస్టేట్ రంగంలో అగ్గిరాజేసిన ధరల సెగ**



**హైదరాబాద్, మహా:** సొంత గూడు నిర్మించుకోవాలనే సామాన్యుడి ఆశలపై సిమెంట్ కంపెనీలు నీళ్లు చల్లాయి. ఇప్పటికే ఇసుక కొరత, ఇటుకల ధరలు, పెరిగిన కూలీల రేట్లతో సతమతమవుతున్న సామాన్యుడిపై ఇప్పుడు సిమెంట్ పిడుగు పడింది. దేశవ్యాప్తంగా సిమెంట్ కంపెనీలన్నీ ఏకమై ఏప్రిల్ 1వ తేదీ నుంచి బస్తాపై రూ.30 నుంచి రూ.50 వరకు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం నిర్మాణ రంగంలో పెను సంచలనం సృష్టిస్తోంది.

మిగతా 2లో

## ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభలు నిర్వహించాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణకు కసరత్తు**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో దిశానిర్దేశం**



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపకూ చేరేలా, 'ప్రజాపాలన' స్ఫూర్తి ప్రతిబింబించేలా గ్రామసభలను నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల

మిగతా 2లో